సాక్షి
పార్వతీపురం మన్యం

I

శనివారం । 11 । నవంబర్ । 2023



పార్వతీపురంలో జరిగిన సామాజిక సాధికార యాత్ర సభకు హాజరైన అశేషజనవాహిని



బహిరంగ సభలో మాట్లాడుతున్న పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావు, పాల్గొన్న ప్రజాప్రతినిధులు

- సంక్షేమ పథకాల సృష్టికర్త సీఎం జగన్: ఎమ్మెల్యే జోగారావు
- ప్రజలకు సుపరిపాలన: శత్రుచర్ల
- పైసా లంచం లేకుండా సంక్షేమ పథకాలు అమలు: రాజన్నదొర
- సామాజిక సాధికార యాత్రకు వెల్లువెత్తిన జనాభిమానం
- దారిపొడవునా జగనన్నకు జేజేలు
- నృత్యాలతో స్వాగతం
- సందడి చేసిన వంగపండు ఉష బృందం
- మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలంటూ నినదించిన జనం

సామాజిక సంతోషం

పార్వతీపురం టౌన్/పార్వతీపురం:

పార్వతీపురంలో సామాజిక సాధికార యాత్ర శుక్రవారం సంబరంగా సాగింది. పల్లె, పట్టణ ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. వెనుకబడిన వర్గాలకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేసిన మేలును పాలకులు వివరిస్తుంటే చప్పట్లతో స్వాగతించారు. జై జగన్ అంటూ నినదించారు. పేదలబతుకులు మారాయంటూ గట్టిగా చెప్పారు. పిల్లలకు విద్యావకాశాలు అందుబాటులోకి వచ్చాంటూ సంతోషం వ్యక్తంచేశారు. పథకాల లబ్ధి అంతా ఖాతాలకే చేరుతోందని స్పష్టంచేశారు. సామాజిక సాధికారత చేకూరిందన్నారు. సీతానగరం మండలం లచ్చయ్యపేటలో మొదలైన సామాజిక సాధికార బస్సుయాత్ర పార్వతీపురం పట్టణంలో ప్రవేశించగానే బైకులతో స్వాగతం పలికారు. నృత్యప్రదర్శనలతో ఆహ్వానం పలికారు. ప్రజల హర్షధ్వానాలు, స్వాగత నినాదాల మధ్య బస్సుయాత్ర ముందుకు సాగింది. పాత బస్టాండ్ కూడలి వద్ద నిర్వహించిన సభావేదిక వద్ద నుంచి ప్రధాన రోడ్డులో సుమారు రెండు కిలోమీటర్ల వరకు జనాభిమానం పోటెత్తింది. రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షురాలు వంగపండు ఉష ఆధ్వర్యంలో కళా బృందాలు ఆటపాటలతో అలరించాయి.



ప్రజా ప్రతినిధులకు అపూర్వ స్వాగతం

దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం

సభకు అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. అర్హతే ప్రామాణికంగా పథకాలు అమలుచేస్తోందన్నారు. వివిధ సంక్షేమ పథకాల కింద నియోజకవర్గంలోని లబ్ధిదారులకు రూ.1200 కోట్ల ఆర్థిక ప్రయోజనం చేకూరిందని వెల్లడించారు. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని గెడ్డలుప్పి వంతెన, అంతరాష్ట్ర రాష్ట్ర రహదారి పరిధిలోని సీతానగరం బ్రిడ్జి, నారాయణపురం బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరుచేసిందన్నారు. నియోజకవర్గంలో 11,784 మందికి సొంతింటి కలను సాకారం చేసిందని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీలతో దోచుకోవడమే తప్ప ప్రజలకు చేసిన మేలు శూన్యమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలునాయుడు, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, నవరత్నాల అమలు కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకురురెడ్డి నారాయణమూర్తి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, ఎమ్మెల్యేలు విశ్వసరాయి కళావతి, పాముల పుష్పశ్రీవాణి, శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, కంబాల జోగులు, వ్యవసాయ సలహామండలి చైర్మన్ వాకాడ నాగేశ్వరరావు, నియోజకవర్గ పరిశీలకులు శోభా హైమావతి, టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు నెక్కల నాయుడుబాబు, మామిడి శ్రీకాంత్, డాక్టర్ రంగుముద్రి రమాదేవి, జీసీసీ చైర్మన్ శోభా స్వాతిరాణి, పార్వతీపురం మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరీ, మూడు మండలాల ఎంపీపీలు మజ్జి శోభారాణి, బలగ రవణమ్మ, గుడివాడ నాగమణి, జెడ్పీటీసీ సభ్యులు బి.రమణమ్మ, మామిడి బాబ్జి, ఎ.రవికుమార్, పార్టీ మండలాధ్యక్షులు బొమ్మి రమేష్, బొంగు చిట్టిరాజు, మురళి, పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ,పార్టీ శ్రేణులు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

అణగారిన వర్గాలకు రాజ్యాధికారం

బీసీ, ఎస్సీ, ఎస్టీ, అణగారిన వర్గాలకు రాజ్యాధికారం కల్పించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదేనని రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. విద్యా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి కార్పొరేట్లకు దీటుగా విద్యను అందిస్తున్నారన్నారు. అభివృద్ధిని వక్రీకరించి టీడీపీ నేత చంద్రబాబునాయుడు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే జోగారావు అందరిలో కలిసిన వ్యక్తి అని, ప్రజా సమస్యలు తెలిసిన వాడని, సమస్యల పరిష్కారానికి కృషిచే సేవాడని, ఆయనను మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ప్రజలను కోరారు.

ప్రజాప్రభుత్వమిది



జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలకు మేలుచేసేందుకు అనునిత్యం పరితపిస్తోందని వైఎస్సార్‌సీపీ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం నేరవేర్చింది. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలుచేస్తోంది. ఫ్యామిలీడాక్టర్, వైఎస్సార్ విలేజ్ క్లినిక్స్, జగనన్న ఆరోగ్యసురక్ష శిబిరాలతో ఆరోగ్యభరోసా కల్పిస్తోంది. సచివాలయ వ్యవస్థతో ప్రభుత్వ సేవలను చేరవచేసిందని గుర్తుచేశారు.

అవినీతి రహితంగా...



పైసా లంచం ఇవ్వకుండా సంక్షేమ పథకాల లబ్ధిని నేరుగా లబ్ధిదారులకు అందించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందని ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖమంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. పార్వతీపురం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల, సాలూరు ప్రాంతంలో గిరిజన యూనివర్సిటీ, కురుపాంలో ఇంజినీరింగ్ కళాశాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. పోడు, బంజర భూములను గిరిజనులకు పంణిచేసింది. ఎస్సీ, ఎస్టీ కులాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తోందని తెలిపారు.

వెనుకబడిన వర్గాల్లో ఆర్థికోన్నతి



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక నాలుగున్నరేళ్లలో వెనుకబడిన వర్గాల్లో ఆర్థికోన్నతి స్పష్టంగా కనిపిస్తోందని, అందుకే సామాజిక సాధికార యాత్రకు వచ్చే నేతలకు ప్రజలు ఘనస్వాగతం పలుకుతున్నట్టు అరకు ఎంపీ గొడ్డేటి మాధవి అన్నారు. నిజాయితీ, దూర దృష్టితో పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి. విద్యా, వైద్య రంగాల్లో విప్లవాత్మక సంస్కరణలు తెచ్చారు. సంక్షేమ, అభివృద్ధి పాలన సాగాలంటే మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలని ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు.

బీసీలను అణగదొక్కిన టీడీపీ



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు

- జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు
- మన్యంలో ప్రగతిపాలన: పరీక్షిత్ రాజు

బొబ్బిలి/సీతానగరం: ఉమ్మడి విజయనగరం జిల్లాలో బీసీలను అణగదొక్కిన విషసంస్కృతి టీడీపీ ప్రభుత్వంలో అమలైతే, బీసీలకు సముచిత స్థానం కల్పించి వారి భవిష్యత్తుకు బంగారుబాటలు వేసిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. సామాజిక సాధికార యాత్రలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా సీతానగరం మండలం లచ్చయ్యపేటలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ హయాంలో అగ్రవర్ణానికి చెందిన అశోక్ గజపతిరాజు, రాష్ట్రమంత్రిగా బీసీకి చెందిన కిమిడి మృణాళిని తప్పించి బొబ్బిలి రాజులకు మంత్రి పదవులు కట్టబెట్టారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, అల్లూరి సీతారామరాజు, కొమురంభీంలను ఆదర్శంగా తీసుకుని వెనుకబడిన వర్గాలకు రాజ్యాధికారం ఇస్తోందన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని కురుపాం, సాలూరు ప్రాంతాల ప్రజాప్రతినిధులు పుష్పశ్రీవాణి, రాజన్నదొరకు ఉపముఖ్యమంత్రి బాధ్యతలు అప్పగించడం ఇందులో భాగమేనన్నారు. ఎంపీ స్థానాలను సైతం ఎస్టీ మహిళ మాధవి, బీసీకి చెందిన బెల్లాన చంద్రశేఖర్‌కు కేటాయించి గౌరవించిందన్నారు. వైద్య, ఇంజినీరింగ్ కళాశాలలు, గిరిజన వర్సిటీ వంటివి ఏర్పాటుచేసి వైద్య, విద్యాభివృద్ధికి కృషిచేస్తోందన్నారు. చేసిన మేలును ప్రజలకు వివరించి, వారి ఆశీస్సులు పొందాలన్నదే సామాజిక సాధికార యాత్ర ప్రధాన ఉద్దేశంగా పేర్కొన్నారు.

- పార్వతీపురం నియోజకవర్గంలోని 78 వేల కుటుంబాలను గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో కలిశానని, బతకగలమన్న ధీమా కల్పించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎంగా రావాలని కోరుకుంటున్నారని ఎమ్మెల్యే అలజంగి జోగారావు తెలిపారు. పార్వతీపురంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం కొమ్ముకాసిన ఎన్‌సీఎస్ యాజమాన్యం కొమ్ములు వంచి రూ.27 కోట్లకు పైగా బిల్లులు చెరకు రైతుల ఖాతాలకు జమచేయించిన ఘనత కూడా వైఎస్సార్ సీపీదేనన్నారు. రూ.35 కోట్ల ఖర్చుతో ప్రతి గ్రామానికి తాగునీరు కల్పించే చర్యలు ప్రజా సంక్షేమానికి నిదర్శనమన్నారు.
- జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక అవినీతి లేని పరిపాలన సాకారమైందని వైఎస్సార్‌సీపీ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్ రాజు అన్నారు. ప్రభుత్వం నియమించిన 4.50 లక్షల ఉద్యోగాల్లో 80 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలవేనన్న విషయాన్ని అందరూ గుర్తించాలన్నారు. ఏం చేశామో అదే చెబుతున్న ప్రభుత్వం మాదని, గతంలోవలే సింగపూర్, దుబాయ్ వంటి గ్రాఫిక్స్‌చిత్రాలతో మోసం చేయడంలేదన్నారు. ఇదొక సంక్షేమ జైత్రయాత్రగా అభివర్ణించారు. సమావేశంలో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

వైభవంగా పైడితల్లి అంబలం పూజ



పైడితల్లి అమ్మవారి అంబలం పూజకు జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఆలయఈఓ సుధారాణి

విజయనగరం టౌన్: ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం పైడితల్లి అమ్మవారి అంబలంపూజను చదురగుడి ఆలయ ఆవరణలో శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈఓ కె.ఎల్.సుధారాణి నేతృత్వంలో అమ్మవారికి విశిష్ట పూజలు చేశారు. పైడిమాంబ దీక్ష పీఠం వ్యవస్థాపకుడు ఆర్.సూర్యపాత్రో ఆధ్వర్యంలో వందలాదిమంది పైడితల్లి దీక్షాపరులు భజనలు చేశారు. పూజల్లో సిరిమాను పూజారి బంటుపల్లి వెంకటరావు, ట్రస్టు బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

సుబ్బారెడ్డికి సత్కారం



వైఎస్సార్ సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ వై.వి. సుబ్బారెడ్డిని సత్కరించిన జీసీసీ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి, గణేష్ దంపతులు

విజయనగరం: వైఎస్సార్ సీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కో ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డిని జీసీసీ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి , వైఎస్సార్ సీపీ నాయకుడు గణేష్ దంపతులు శుక్రవారం సత్కరించారు. విజయనగరంలోని తమ స్వగృహానికి సుబ్బారెడ్డిని ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి పాల్గొన్నారు.

ఎస్పీ స్పందన రద్దు

విజయనగరం క్రైమ్: జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈ నెల 13వ తేదీ సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని రద్దుచేసినట్టు ఎస్పీ ఎం.దీపిక ఓ ప్రకటనలో తెలిపారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించడంతో ఈ నిర్ణయం తీసుకున్నామని, ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

క్లుప్తంగా

అవుట్‌సోర్సింగ్ టీచర్ పోస్టులకు దరఖాస్తులు

సీతంపేట: సీతంపేట ఐటీడీఏ పరిధిలో గల గిరిజన గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో ఖాళీగా ఉన్న 7 అవుట్ సోర్సింగ్ టీచర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీడీఏ పీవో కల్పనాకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెట్ ఉత్తీర్ణులై, డిగ్రీ/పీజీ కోర్సులు ఇంగ్లీషు మీడియంలో చదివి ఉన్న వారి నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు పేర్కొన్నారు. సీతంపేట బాలుర గురుకుల కళాశాలలో ఖాళీగా ఉన్న ఫిజిక్స్ పోస్టు ఓసీ (జీ)కి కేటాయించినట్లు తెలిపారు. పెద్దమడి బాలుర పాఠశాలలో పీజీటీ గణితం ఓసీ (డబ్ల్యూ), పీజీటీ ఇంగ్లీషు ఎస్‌సీ (డబ్ల్యూ) కేటాయించామన్నారు. ఏపీఆర్ బాలికల పాఠశాలలో పీజీటీ ఫిజిక్స్ ఎస్‌సీ (డబ్ల్యూ), సీతంపేట బాలుర పాఠశాలలో టీజీటీ సైన్స్ ఒక పోస్టు ఓసీ (జి), టీజీటీ సోషల్ 2 ఖాళీలకు గాను ఒకటి ఏపీఆర్ గర్ల్స్‌కు ఓసీ (డబ్ల్యూ), మల్లి పీటీజీ పాఠశాలకు ఎస్‌సీ (డబ్ల్యూ) కేటాయించినట్లు వివరించారు. ఈనెల 16లోగా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. 20న స్థానిక బాలుర పాఠశాలలో డెమో నిర్వహించనున్నామని, ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని స్పష్టం చేశారు.

బంగారం చోరీకేసులో నిందితుల అరెస్ట్

జామి: బంగారం ఆభరణాల చోరీ కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్‌చేశారు. ఈ అరెస్ట్ వివరాలిలా ఉన్నాయి. జామి మండలంలోని భీమసింగి గ్రామంలో ఈ ఏడాది ఆగస్టు నెలలో కంది గురునాయుడు ఇంట్లో బంగారం చోరీకి గురైంది. ఈ ఘటనలో పోలీసులు విచారణ చేపట్టి నెల్లిమర్ల మండలం జరజాపుపేట గ్రామానికి చెందిన అవనాపు అప్పలస్వామి ఉరఫ్ బిల్లా, బుగత రాజేష్ ఉరఫ్ చింతపిక్కలోడు అనే ఇద్దరు నిందితులను జామి ఇన్‌చార్జ్ ఎస్సై లోవరాజు అరెస్ట్ చేశారు. వారి నుంచి ఆరు తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని జ్యుడిషియల్ రిమాండ్ నిమిత్తం ఎస్.కోట కోర్టుకు తరలించినట్లు ఇన్‌చార్జ్ ఎస్సై చెప్పారు.

లాంగ్‌జంప్‌లో గోల్డ్‌మెడల్



జూనియర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన లక్ష్మి

విజయనగరం: జాతీయస్థాయిలో జరిగిన లాంగ్‌జంప్ పోటీల్లో జిల్లా నుంచి ప్రాతినిధ్యం జి.లక్ష్మి సత్తా చాటింది. ఈనెల7 నుంచి 10వ తేదీ వరకు చెన్నైలోని కోయంబత్తూర్‌లో జరిగిన జూనియర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో లాంగ్‌జంప్‌లో ఆంధ్రప్రదేశ్ తరపున ప్రాతినిధ్యం వహించి గోల్డ్‌మెడల్ సాధించింది. 6 మీటర్ల పొడవు జంప్ చేసి ఆంధ్రప్రదేశ్ ఖ్యాతిని చాటిచెప్పింది. ఎస్‌కోటకు చెందిన లక్ష్మి విజయనగరంలోని విజ్జీ స్టేడియంలో కోచ్ సతీష్ వద్ద శిక్షణ పొందుతోంది. జూనియర్స్ విభాగంలో జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో గోల్డ్‌మెడల్ సాధించిన లక్ష్మిని సెట్విజ్ సీఈఓ బి.రామగోపాల్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రతినిధులు అభినందించారు.

మూడో అంతస్తుపై నుంచి పడి వ్యక్తి దుర్మరణం

- మద్యం మత్తులో ఘటన

ఎంవీపీకాలనీ: మూడో అంతస్తుపై నుంచి పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన శుక్రవారం ఎంవీపీకాలనీలో చోటుచేసుకుంది. ఈ ఘటనపై ఎంవీపీ పోలీసులు తెలిపిన వివరాలివీ.. విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం పక్కి గ్రామానికి చెందిన సంబంగి నాగభూషణం (58) విశాఖలో ఉంటూ పలుచోట్ల సెక్యూరిటీ గార్డ్‌గా విధులు నిర్వర్తించాడు. చివరగా ఎంవీపీ కాలనీ సెక్టార్-4లోని అమ్మ బాయ్స్ హాస్టల్‌లో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేశాడు. మద్యం సేవిస్తుండటంతో పాటు ప్రవర్తన బాగోలేదని హాస్టల్ నిర్వాహకులు గతంలో ఆయన్ని విధుల నుంచి తొలగించారు. దీంతో గత నెల 10న నాగభూషణం సొంతూరు వెళ్లిపోయాడు. కాగా.. నాగభూషణం తన తండ్రిని చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులతో కలిసి ఎంవీపీకాలనీలోని క్యాన్సర్ ఆస్పత్రికి తీసుకొచ్చాడు. ఈ క్రమంలో ఆయన గతంలో తాను పనిచేసిన అమ్మ బాయ్స్ హాస్టల్‌కు శుక్రవారం మధ్యాహ్నం 12.30 సమయంలో వెళ్లాడు. అప్పటికే మద్యం సేవించి ఉన్నాడు. 3వ అంతస్తులో ఐరన్ రైలింగ్‌కు ఆనుకుని నిల్చొన్నాడు. ప్రమాదవశాత్తూ రైలింగ్ విరిగిపోవడంతో కింద పడి సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. సమాచారం అందుకున్న సీఐ సంజీవరావు, ఎస్‌ఐ శ్రీను అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. మృతుడి అన్నయ్య తిరుపతి రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
₹102	₹174	₹184

డిసెంబర్ 15 నుంచి ఆడుదాం ఆంధ్రా

- యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యదర్శి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జేసీ ఆర్.గోవిందరావు

పార్వతీపురం: ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను డిసెంబర్ 15 నుంచి వచ్చే జనవరి 26వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యదర్శి ప్రద్యుమ్న అన్నారు. ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలపై శుక్రవారం ఆయన కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని, బ్యాడ్మింటన్, క్రికెట్, కోకో, కబడ్డీ, వాలీబాల్ క్రీడాంశంలలో 15ఏళ్ల వయస్సు పైబడిన మహిళలు, పురుషుల విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో డిసెంబర్ 15 నుంచి 20 వరకు, మండల స్థాయిలో డిసెంబర్ 21 నుంచి వచ్చే జనవరి 4వ రకు జిల్లాస్థాయిలో జనవరి 11 నుంచి 21వ తేదీవరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీలు జనవరి 22 నుంచి 26 వరకు విశాఖపట్నంలో జరుగుతాయన్నారు. ఈ పోటీల్లో గ్రామ, వార్డు సచివాలయ స్థాయిల్లో పంచాయతీ, వార్డు కార్యదర్శులు, వలంటీర్లు, మండలస్థాయిలో ఎంపీడీఓ కీలక బాధ్యత నిర్వహించాలని సూచించారు. క్రీడా పోటీలకు రాష్ట్రంలో 75లక్షల మంది పాల్గొనే విధంగా రాష్ట్ర, జిల్లా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు. ఈ పోటీల్లో మండల స్థాయి నుంచి పాల్గొనే ప్రతీ క్రీడాకారుడికి టీషర్టు, క్యాప్, రిస్ట్ బ్యాండ్‌ను ప్రభుత్వం బహూకరిస్తుందని, నియోజకవర్గ, జిల్లాస్థాయి క్రీడాకారులకు భోజన, రవాణా, వసతి సౌకర్యాలు కల్పించే విధంగా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోటీలకు ప్రత్యేక ఆహ్వానితులు ఆకర్షణగా నిలుచుటకు జిల్లా నుంచి అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొన్న వారిని గుర్తించి స్పోర్ట్స్ అంబాసిడర్లగా నియమించినట్లు చెప్పారు. క్రీడా పోటీలకు నోడల్ అధికారిగా జాయింట్ కలెక్టర్‌గా ఉంటారన్నారు. అనంతరం పార్వతీపురం నుంచి వీసీలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల నిర్వహణకు జిల్లాలో 312 గ్రామ, 38 వార్డు సచివాలయాలు, 15 మండల కేంద్రాలు, నాలుగు శాసన సభ నియోజకవర్గాల్లో ఏర్పాట్లు చేశామన్నా రు. కార్యనిర్వాహక, సాంకేతిక కమిటీలను నియమించామని నిర్వహణ విధులు బాధ్యతలను వివరించామని జవాబిచ్చారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా క్రీడాధికారి ఎస్. వెంకటేశ్వరరావు, డ్వామా పీడీ కె.రామచంద్రరావు, విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.రమాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 20 నుంచి నమోదు

ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జేసీ తెలిపారు. ఈ ప్రక్రియ నవంబర్ 20 నుంచి ప్రారంభమవుతుందన్నారు. క్రీడల నిర్వహణకు క్రీడా పరికరాలు ఆయా గ్రామ వార్డు సచివాలయం, మండల స్థాయిలకు నవంబర్ 21 నాటికి చేరుతాయని చెప్పారు.

పక్కాగా ఓటర్ల జాబితా

- కలెక్టర్ నాగలక్ష్మి



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి, జేసీ మయూర్ అశోక్

విజయనగరం అర్బన్: ఎటువంటి తప్పులు లేకుండా అత్యంత పకడ్బందీగా ఓటర్ల జాబితాను రూపొందించాలని కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. ఈ మేరకు ఆర్డీఓలు, వివిధ మండలాల తహసీల్దార్లతో శుక్రవారం ఆమె కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గాలు, మండలాల వారీగా ఓటర్ల జాబితా సవరణపై సమీక్షించారు. కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 31వ తేదీ వరకు వచ్చిన క్లెయిమ్‌లు మొత్తం పూర్తి చేయాలని ఆదేశించారు. వెంటవెంటనే కంప్యూటర్‌లో ఆన్‌లైన్ చేయాలని సూచించారు. ఒకే డోర్ నంబర్‌తో ఉన్న ఓట్లు, ఒకే ఇంట్లో పదికిపైగా ఉన్న ఓట్లపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి, విచారణ చేయాలని సూచించారు. పైపోర్షన్, ప్రక్కపోర్షన్‌లో ఉంటున్న వారికి వేరే డోర్ నంబర్ కేటాయించాలని చెప్పారు. ఓటు తొలగించే ముంద తప్పనిసరిగా నోటీసు ఇవ్వాలని స్పష్టం చేశారు. యువ ఓటర్లపై దృష్టి పెట్టాలని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటుహక్కు కల్పించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జేసీ మయూర్ అశోక్, ఆర్‌డీఓ అనిత, నియోజకవర్గ ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

అండర్-19 స్కూల్ గేమ్స్ పోటీలకు జిల్లా జట్ల పయనం



సైక్లింగ్ పోటీలకు బయల్దేరిన జిల్లా క్రీడాకారులు



సాఫ్ట్‌బాల్ పోటీలకు వెళ్తున్న జిల్లా జట్టు

విజయనగరం: రాష్ట్రస్థాయిలో జరగనున్న అండర్-19 స్కూల్ గేమ్స్ పోటీల్లో పాల్గొనబోయే జిల్లా జట్లు శుక్రవారం బయలుదేరాయి. ఈనెల 11 నుంచి 13వ తేదీ వరకు విజయవాడలో జరగనున్న బాల, బాలికల సైక్లింగ్ పోటీలతో పాటు గుంటూరు వేదికగా జరగనున్న సాఫ్ట్‌బాల్ పోటీల్లో జిల్లా జట్లు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటాయి. ఈ సందర్భంగా అండర్-19 స్కూల్ గేమ్స్ అసోసియేషన్ కార్యదర్శి పీవీఎల్ఎన్ కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించిన క్రీడాకారులు పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనకబరచాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు వ్యాయామ అధ్యాపకులు, జట్ల కోచ్ అండ్ మేనేజర్లు పాల్గొన్నారు.

సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి



సమస్యలను పరిశీలిస్తున్న జేసీ గోవిందరావు

పార్వతీపురం: జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజలు తెలియజేసిన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని, ఒకసారి జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో తెలియజేసిన సమస్యల గురించి మళ్లీ ప్రజలు అదే సమస్యపై రాకుండా చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు తెలిపారు. మండల స్థాయిలో నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన పార్వతీపురంలోని కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేసీ, డీఆర్‌ఓ జె. వెంకట్రావు, ఆర్డీఓ కె. హేమలతలు ప్రజల నుంచి సామాజిక, వ్యక్తిగత అంశాలపై 32 అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ బి.జగన్నాథరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ ఒ.ప్రభాకరరావు, జిల్లా ఉద్యాన అధికారి కేవీఎస్ ఎన్ రెడ్డి, వ్యవసాయాధికారి రాబర్ట్ పాల్, జిల్లా పౌరసరఫరాల అధికారి సూర్యారావు తదితరులు పాల్గొన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రతి సోమవారం నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమం ఈనెల 13న దీపావళి సందర్భంగా రద్దుచేస్తున్నట్లు డీఆర్‌ఓ జె. వెంకటరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి రావద్దని సూచించారు.

రాష్ట్రస్థాయి సైన్స్ పోటీలకు కంచరాం విద్యార్థినులు



రాజాం సిటీ: డీఈఓ లింగేశ్వరరెడ్డి చేతుల మీదుగా జిల్లాస్థాయి ప్రశంసా పత్రం, మెమెంటోలుఅందుకుంటున్న విద్యార్థినులు



సాలూరు: రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న డీఈఓ

రాజాం సిటీ: రాష్ట్రస్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్ ప్రదర్శనకు మండల పరిధిలోని కంచరాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినుల ప్రాజెక్ట్ ఎంపికైందని భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు పండూరు వేణుగోపాల్ శుక్రవారం తెలిపారు. విజయనగరంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో పాఠశాల విద్యార్థినులు కరణం వరలక్ష్మి, పెనుబోతు సౌజన్య ప్రదర్శించిన 'సంప్రదాయ పద్ధతిలో చిరుధాన్యాల పొడి' అనే ప్రాజెక్టు ఎంపికైందని చెప్పారు. ఈ నెల 29, 30 తేదీలలో గుంటూరులో జరగనున్న రాష్ట్ర స్థాయి ప్రదర్శనలో తమ పాఠశాల విద్యార్థినులు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినుల ప్రతిభపట్ల హెచ్ఎం వీవీ వసంతకుమార్‌తోపాటు ఉపాధ్యాయులు అభినందించారు.

కాగితాపల్లి విద్యార్థులు కూడా..

రేగిడి: మండలంలోని కాగితాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి తయారుచేసిన ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికైంది. ఈ విషయాన్ని ప్రాజెక్ట్ గైడెన్స్ ఉపాధ్యాయుడు గొర్లె రమేష్ శుక్రవారం తెలిపారు. ఈనెల 9న విజయనగరంలో జరిగిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ఎనిమిదవ తరగతి విద్యార్థి డి.తేజేశ్వరరావు ప్రదర్శించిన డెంగీ నివారణలో మొక్కల ప్రమేయమనే ప్రాజెక్ట్ ప్రథమస్థానం సాధించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ తయారుచేసిన విద్యార్థిని పాఠశాల హెచ్ఎం.ఆర్.సుధాకర్, ఎంఈఓ ఎంవీ ప్రసాదరావు, బి.ఎరకయ్య తదితరులు అభినందించారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన మామిడిపల్లి విద్యార్థులు

సాలూరు: మండలంలోని మామిడిపల్లి జెడ్పీహెచ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా కేంద్రంలో గురువారం జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో మూఢనమ్మకాలపై ప్రత్యేక నాటికను మామిడిపల్లి విద్యార్థులు గంగవంశం చరిష్మ, గిరీష్, శ్రీజ, సుదీప్, రోహిత్,ఉదయశ్రీలు ప్రదర్శించి ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు ఈ బృందాన్ని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు జిల్లా న్యాయనిర్ణేతలు తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన వారిని హెచ్ఎం, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

పంది అనుకుని ప్రాణం తీశారు..!

శృంగవరపుకోట: మండలంలో సర్వత్రా చర్చనీయాంశమైన గిరిజన యువకుడి హత్యోదంతంలో కొత్త కోణాలు వెలుగు చూస్తున్నాయి. కొత్త అడ్డతీగ గ్రామంలో గిరిజన యువకుడిపై దాడిచేసి చంపారన్న వార్తల్లో వాస్తవం లేదని చెబుతున్నారు. హత్యకు గురైన పాంగి అర్జున్ గ్రామానికి దగ్గరలో ఉన్న అనాథాశ్రమంలో పనిచేస్తూ, కుటుంబంతో ఉంటున్నాడు. గురువారం సాయంత్రం పుట్టగొడుగుల కోసమని పొదల వెనుక వెదుకులాడుతుండగా, అదే సమయంలో అడవి పందుల వేటకోసం వచ్చిన కొంతమంది పొదల్లో కదలికలు చూసి నాటుతుపాకీతో కాల్చడంతో అర్జున్ గాయపడి కేకలు వేయగా వారంతా రక్షించే ప్రయత్నం చేశారు. అయితే అప్పటికే పరిస్థితి విషమించడంతో గ్రామంలోకి సమాచారం చేరవేసి నిందితులు జారుకున్నారు. 108లో అర్జున్‌ను స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించినా ఫలితం లేకపోయింది. ఘటనాస్థలిలో విచారణ చేసిన పోలీసులు ఈ ఘటనలో 16మంది నిందితులు ఉన్నట్లు గుర్తించి, 12 మందిని, అదుపులోకి తీసుకుని, వారి నుంచి నాటుతుపాకీ స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఇదే విషయమై ఎస్‌కోట ఎస్సై తారకేశ్వరరావును వివరణ కోరే ప్రయత్నం చేయగా అందుబాటులో లేరు. మిగిలిన నలుగురు నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. వారిని అదుపులోకి తీసుకున్న తర్వాత పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. మృతుని భార్య కాంతం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోక్సో కేసులో ముద్దాయికి జైలు, జరిమానా

బొబ్బిలి: మండలంలోని మెట్టవలస గ్రామానికి చెందిన బాలికపై అసభ్యకరంగా ప్రవర్తించిన అదే గ్రామానికి చెందిన అడబాల సతీష్‌కు పోక్సో కోర్టు న్యాయమూర్తి కె.నాగమణి రెండు సంవత్సరాల మూడు నెలల జైలు శిక్ష, రూ.1500 జరిమానా విధించారు. ఈ మేరకు బొబ్బిలి పోలీసులు శుక్రవారం తెలిపారు. కేసుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. 2019 నవంబర్ 12న జరిగిన ఈ ఘటనపై అప్పటి ఎస్సై వెలమల ప్రసాదరావు కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. సాక్షులను విచారణ చేసిన అనంతరం పోక్సో కోర్టు న్యాయమూర్తి ముద్దాయిని నిర్ధారించి శుక్రవారం తీర్పునిచ్చారు. స్పెషల్ పీపీగా మావూరి శంకరరావు వ్యవహరించగా సాక్షులను హెచ్‌సీ స్వామినాయుడు ప్రవేశపెట్టారు.

పాడి అభివృద్ధిపై శ్రద్ధ



కార్యక్రమంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు, వేదికపై ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, పశుసంవర్ధక శాఖ అధికారులు

- మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

చీపురుపల్లి: పాడిసంపద అంతరించిపోతున్న తరుణంలో పాడి పశువుల సంపద అభివృద్ధి చేసి పాల విప్లవాన్ని తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు మండలంలోని పేరిపి గ్రామంలో శుక్రవారం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరం పైలట్ క్యాంప్‌ను ఎంపీ బెల్లాన చంద్రశేఖర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు అక్కడ ఏర్పాటు చేసిన ఉచిత మందులు, ల్యాబొరేటరీ తదితర స్టాల్స్‌ను పరిశీలించారు. అలాగే పాడి రైతులకు పలు వస్తువులను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ పాడి సంపదతోనే ప్రతి ఇంటిలోనూ ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని భావించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాడి సందపపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. అందులో భాగంగానే అమూల్ వంటి దిగ్గజ సంస్థలను రాష్ట్రంలోకి తీసుకొచ్చి పాడి రైతులకు అండగా నిలిచారని అన్నారు. పైలట్ క్యాంప్‌లో భాగంగా పశు మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారని, తరువాత కాలంలో ప్రతి మండలంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా మూగజీవాలకు అత్యవసరంగా 24 గంటలు చికిత్స అందించేందుకు అత్యవసర అంబులెన్స్‌లు తీసుకువచ్చినట్లు స్పష్టం చేశారు. మేకలు, గొర్రెలు పెంపకందారులకు వలలు, టార్చ్ లైట్లు, రెయిన్‌కోట్లను యాభైశాతం నిధులతో జిల్లా పరిషత్ నుంచి పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.

పాల ఉత్పత్తి పెరిగింది.....

వైఎస్సార్ సిపి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాడి సంపదపై తీసుకున్న ప్రత్యేక దృష్టి కారణంగా పాల ఉత్పత్తి పెరిగిందని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. పశు ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందన్నారు. పాడి పశువుల పోషణ కోసం రాయితీపై దాణా అందిస్తున్నారని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర పశు సంవర్ధకశాఖ డైరెక్టర్ డా.ఆర్.అమరేంద్ర కుమార్, అడిషనల్ డైరెక్టర్లు డా.వి.సింహాచలం, డా. వెంకటరావు, డా.సత్యకుమారి, జాయింట్ డైరెక్టర్ విశ్వేశ్వరరావు, డిప్యూటీ డైరెక్టర్ వైవి.రమణ ఎంపీపీ ఇప్పిలి వెంకటనర్సమ్మ, జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, సర్పంచ్ కోరాడ భాగ్యరాజ్, తహసీల్దార్ ఎం.సురేష్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ గిరిబాల, పశువైద్యులు డా.జయకాంత్, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్ అథ్లెటిక్స్ పోటీలకు జిల్లా జట్ల ఎంపిక

విజయనగరం: రాష్ట్రస్థాయిలో జరగనున్న అండర్-14,17 బాల, బాలికల అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనబోయే జిల్లా క్రీడాకారుల ఎంపిక పోటీలు శుక్రవారం పూర్తయ్యాయి. స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి ఎల్‌వీ రమణ ఆధ్వర్యంలో నగరంలోని రాజీవ్ క్రీడామైదానం ప్రాంగణంలో జరిగిన ఎంపిక పోటీలకు అనూహ్యస్పందన లభించింది. విజయనగరం, పార్వతీపురం-మన్యం జిల్లాల నుంచి సుమారు 700 మంది క్రీడాకారులు ఎంపిక పోటీలకు హాజరయ్యారు. వారికి పరుగు, లాంగ్‌జంప్,, డిస్క్‌త్రో, జావెలిన్ త్రో విభాగాల్లో ఎంపిక పోటీలు నిర్వహించారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తారని ఎల్‌వీ రమణ తెలిపారు. ఎంపిక పోటీలను జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రతినిధులతో పాటు పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్‌లు పర్యవేక్షించారు.

జనసంద్రమైన సామాజిక సాధికార యాత్ర

- తండోపతండాలుగా తరలివచ్చిన ప్రజలు
- పక్కాగా ఏర్పాట్లు చేసిన ఎమ్మెల్యే జోగారావు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

వీరఘట్టం/పార్వతీపురం/సీతానగరం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గడిచిన నాలుగున్నరేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసేందుకు పార్వతీపురం నియోజకవర్గంలో శుక్రవారం నిర్వహించిన సామాజిక సాధికార యాత్ర జనసంద్రమైంది. బస్సుయాత్ర అనంతరం పార్వతీపురం పాతబస్టాండ్ వద్ద నిర్వహించిన బహిరంగ సభకు వచ్చిన ప్రజలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులతో పార్వతీపురం మున్సిపాలిటీలోని రహదారులన్నీ కిక్కిరిసిపోయాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సందేశాన్ని ప్రజలందరికీ తెలిసేలా ప్రధాన కూడళ్ల వద్ద డిజిటల్ స్క్రీన్ బోర్డులు ఏర్పాటు చేశారు. సీతానగరం నుంచి పార్వతీపురం ప్రధాన రహదారి చివరి వరకు సుమారు 12 కిలోమీటర్ల మేర ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల ద్వారా అభివృద్ధి, సంక్షేమం వివరాలను ప్రజలకు తెలియజేశారు. అంతేకాకుండా వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమంపై నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలందరినీ అలరించాయి. దీంతో పార్వతీపురం మున్సిపాలటీ జగన్నామస్మరణతో మార్మోగింది.

వైఎస్సార్‌సీపీకే ఓటడిగే హక్కు

- రెవెన్యూశాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు



వీరఘట్టంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులతో మాట్లాడుతున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

వీరఘట్టం: ప్రజలను ఓటు అడిగే హక్కు వైఎస్సార్‌సీపీకే ఉందని రాష్ట్ర రెవెన్యూశాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. ఈ మేరకు వీరఘట్టంలో శుక్రవారం నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. గడిచిన నాలుగున్నరేళ్లలో మీ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రతి కుటుంబానికి అందుతున్న సంక్షేమ పథకాలను వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వల్ల సాయం పొందితేనే వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలంటూ ప్రజలకు విజ్ఞప్తి చేయాలని పార్టీ నాయకులకు సూచించారు. రానున్న ఆరునెలల పాటు వైఎస్సార్‌సీపీ నాయకులందరూ సమన్వయంతో పనిచేసి మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాలకొండ ఎమ్మెల్యే విశ్వసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, పాలకొండ నియోజకవర్గ పరిశీలకుడు గొండు కృష్ణమూర్తి, ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు తదితరులు పాల్గొన్నారు.